


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 14-01-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 110 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## అన్ని ప్రాంతాలూ అభివృద్ధి చెందాలంటే వికేంద్రీకరణ జరగాల్సిందే

**బాబు వ్యాఖ్యలు ప్రమాదకరం**

**రాయలసీమ మేధావుల ఫోరం కన్వీనర్ పురుషోత్తమ్‌రెడ్డి**



విశాఖ సిటీ: మూడు రాజధానులు వద్దని.. అమరావతిలో మత్రమే రాజధాని ఉండాలని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు చెప్పడం చాలా ప్రమాదకరమని మేధావుల ఫోరమ్ కన్వీనర్ పురుషోత్తమ్‌రెడ్డి అన్నారు. సోమవారం విశాఖపట్నంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో తరువాయి 2లో..

## డమ్మీ ఉరికి సన్నాహాలు

### 22న ఉరి తీసేందుకు డెత్ వారెంట్


న్యూఢిల్లీ: నిర్భయ కేసులో నలుగురు దోషులకు ఈ నెల 22న ఉరి తీసేందుకు డెత్ వారెంట్ జారీ అయిన నేపథ్యంలో ముందుగా ఇసుక బస్తాలతో డమ్మీ ఉరి తీసేందుకు తీహార్ జైలు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు జైలు అధికారులు తెలిపారు. దోషులు పవన్‌గుప్తా, అక్షయ్, వినయ్ శర్మ, ముకేశ్ సింగ్‌ల బరువు ఆధారంగా ఇసుక సంచులను ఆ తాళ్లకు కట్టి 1.8 మీటర్ల నుంచి 2.4 మీటర్ల ఎత్తులో వేలాడదీస్తారు. ఉరి కంబాల పటిష్టతను పరిశీలించడం కోసం ఇలా డమ్మీ ఉరి శిక్షను అమలు చేస్తారు. ఇందులో ఏవైనా లోపా లుంటే బయటపడే అవకాశముంటుంది. తీహార్ ప్రాంగణంలోని మూడో నెంబరు జైల్లో ఈ ట్రయల్స్ నిర్వహించనున్నారు. నలుగురు దోషులకు ఏకకాలంలో ఉరి తీసేలా జైలులోని 3వ నంబరు గదిలో ఉరి ప్రాంగణాన్ని విస్తరించారు. ప్రస్తుతం దోషులు నలుగురినీ వేర్వేరు గదుల్లో ఉంచి ఒకరితో ఒకరు కలవకుండా చర్యలు చేపట్టారు.

### స్నేహపూర్వక వాతావరణంలో

# శాంతియుత చర్చ



- స్నేహపూర్వక వాతావరణంలో సమస్యల పరిష్కారానికి చర్చ
- విభజన అంశాలపై శాంతియుత సమావేశం
- పరిష్కార దిశగా నదీ జలాలు, విద్యుత్ ఉద్యోగుల సమస్య
- ఖాళీగా ఉన్న సచివాలయ భవనాల అప్పగింత
- తెలంగాణ సీఎం కేసీఆర్‌తో ఏపీ సీఎం జగన్ భేటీ



హైదరాబాద్: ప్రగతిభవన్‌లో సోమవారం ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుతో సమావేశమయ్యారు. మధ్యాహ్న భోజనం అనంతరం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. సీఎం కేసీఆర్ వెంట మంత్రి కేటీఆర్ ఉండగా.. ఏపీ సీఎం జగన్‌తో యంపీ విజయసాయిరెడ్డి ఉన్నారు.

నదీజలాలు, విద్యుత్ ఉద్యోగులు తదితర విభజనకు సంబంధించిన అంశాలపై ఈ భేటీలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

ఏపీలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం విభజన సమస్యలను పరిష్కరించుకొనేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు అప్పటి గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ చొరవతో ఇరు రాష్ట్రాల సీఎంల భేటీకి అనువైన వాతావరణం ఏర్పడింది.

2019లో జరిగిన ఎట్‌హోం కార్యక్రమానికి ఇద్దరు సీఎంలు హాజరయ్యారు.

వారితో గవర్నర్ ప్రాథమికంగా భేటీ అయిన సందర్భంగా ఇరు రాష్ట్రాల సీఎంలు విభజన సమస్యలు పరిష్కరించుకోవడానికి ముందుకొచ్చారు. ఖాళీగా ఉన్న సచివాలయ భవనాలను సీఎం కేసీఆర్ కోరిక మేరకు తెలంగాణకు ఇచ్చేందుకు ఏపీ సీఎం జగన్ సుముఖత వ్యక్తంచేశారు.

ఆ వెంటనే సచివాలయ భవనాలను తెలంగాణకు అప్పగించారు. అనంతరం విభజన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 2019 జూన్ 11వ తేదీన నాటి గవర్నర్‌కు ఏపీ సీఎం జగన్ లేఖరాశారు. స్పందించిన గవర్నర్.. విభజన సమస్యలను మంచి వాతావరణంలో పరిష్కరించుకోవాలని కోరుతూ 2019 జూన్ 12న ఇరురాష్ట్రాల సీఎంలకు లేఖ రాశారు.

## ఒకే రాజధాని వద్దు.. మూడు రాజధానులు ముద్దు




### వివిధ జిల్లాల్లో భారీ ర్యాలీ

తిరుపతి : పాలన, అభివృద్ధి వికేంద్రీకరణను స్వాగతిస్తూ.. మూడు రాజధానులు కావాలంటూ తిరుపతి వాసులు సోమవారం కదం తొక్కారు.

'ఒక్క రాజధాని వద్దు మూడు రాజధానులు ముద్దు'అంటూ నినాదాలు చేశారు. భారీగా కదిలివచ్చిన మద్దతుదారులతో దాదాపు మూడు కిలోమీటర్ల మేర రోడ్డు జనమయమైంది. మూడు రాజధానుల మాట హోరున వినిపించింది. ఈ ర్యాలీలో ఎంపీ బల్లి దుర్గాప్రసాద్, ఎమ్మెల్యే భూమన, యువ నేత భూమన అభినయరెడ్డి పాల్గొన్నారు. కృష్ణపురం తనా నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. అడుగడుగునా జైజై జగన్ అంటూ అభిమానులు నినాదాలు చేశారు.

అభివృద్ధి వికేంద్రీకరణకు మద్దతుగా అభిమానులు, ప్రజలు విజయనగరం జిల్లా గజపతినగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. విశాఖపట్టణాన్ని ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఆంజనేయ స్వామి గుడి నుంచి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు బైక్ ర్యాలీ సాగింది. ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య పాల్గొన్నారు.

శ్రీకాకుళం జిల్లా రాజాంలో మూడు రాజధానులకు మద్దతుగా ఎమ్మెల్యే కంబాల జోగులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ తీశారు. మూడు రాజధానులతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు.

## శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు

**అమరావతి రైతులకు జగన్ న్యాయం చేస్తారు .. చంద్రబాబు మాటలు నమ్మొద్దు**

**పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్**



మధురవాడ: మధురవాడ శిల్పారామంలో సంక్రాంతి సంబరాలను మంత్రి అవంతి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ వేడుకల్లో కలెక్టర్ వినయ్ చంద్, జీవీఎంసీ కమిషనర్ సృజన, జేసీలు వేణుగోపాల్, శివశంకర్, విఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, నగర వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. బొమ్మల కొలువు, పులివేషాలు, తప్పెటగుళ్ళు, డప్పు వాయిద్యాలు, హరిదాసు కోలాహలంతో మధురవాడ శిల్పారామం ప్రాంగణం సందడిగా మారింది.

ఈ సందర్భంగా మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. 8 నెలల పరిపాలన కాలంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తరువాయి 2లో..




## విశాఖపై చంద్రబాబు విషం కక్కుతున్నారు..



విశాఖపట్నం: విశాఖ ప్రజలపై ప్రతిపక్ష నేత చంద్రబాబు విషం కక్కుతున్నారని వైఎస్సార్‌సీపీ నేత దాడి వీరభద్రరావు ధ్వజమెత్తారు. విశాఖ పట్నంలో మీడియాతో మాట్లాడుతూ.. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తోంటే.. చంద్రబాబు విషపూరితం చేస్తున్నారని మండి పడ్డారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిని ఆయన ఎప్పుడైనా పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. సీఎం జగన్ తీసుకుంటున్న నిర్ణయాలతో తాము అభివృద్ధి చెందుతామన్న భావన ఉత్తరాంధ్ర ప్రజల్లో కలుగుతుందన్నారు. తరువాయి 2లో..



# పాడిరైతు శ్రేయస్సే హెరిటేజ్ డెయిరీ లక్ష్యం

## మేనేజర్ కూండ్రపు శేషు



అచ్యుతాపురం : పాడిరైతుల శ్రేయస్సే లక్ష్యంగా హెరిటేజ్ డెయిరీ పనిచేస్తుందని డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు . ఆదివారం మండలంలో రామన్నపాలెం గ్రామంలో హెరిటేజ్ డెయిరీ కి పాలు పోసే పాడిరైతులు 68 మందికి రూ. 4.95 లక్షల బోనస్ ను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ శేషు మాట్లాడుతూ పాడిరైతులను డెయిరీ అన్ని విధాల ఆదుకుంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్ చిన్నరాము, ఆర్ వెంకటేశ్, డి అప్పలనాయుడు ,డి రమణమ్మ , డి సత్యం, డి రాముతల్లి , డి అప్పారావు తదితర పాడిరైతులు పాల్గొన్నారు.

## మనబడి నాడు-నేడు కార్యక్రమంలో

# బాత్‌రూంనకు శంఖుస్థాపన



మనబడి నాడు- నేడు కార్యక్రమంలో బాత్‌రూంనకు శంఖుస్థాపన చేస్తున్న అనంతగిరి వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్

అనంతగిరి : మనబడి నాడు - నేడు కార్యక్రమం లో భాగంగా మొదటివిడ తబాత్ రూమ్ నిర్మాణం నిమిత్తము శంకుస్థాపన ఎం.పి.పి.స్కూల్ అనంతగిరిలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు...

వైసీపీ నాయకులు ఎస్.ఆనంద్, డి.రమణమ్మ, మండల విద్యాశాఖ అధికారి ఎల్.బి.వెంకట్రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీర్ అప్పలనాయుడు, పాఠశాల హెచ్ఎం సురేష్, సీఆర్పి కె.రామకృష్ణ గ్రామ సచివాలయం ఉద్యోగులు పిఎంసి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

## నర్సీపట్నం ఏఎస్పీ రిషాంత్‌రెడ్డి

నర్సీపట్నం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో ఎస్సీ యువతీ యువకులు హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ఉచిత శిక్షణ కల్పించడం జరుగుతుందని నర్సీపట్నం ఏఎస్పీ వై.రిషాంత్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఈ శిక్షణకు సంబంధించి కరపత్రాలను ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణతో పాటు వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.



కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఏఎస్పీ

కావున ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో నర్సీపట్నం టౌన్ సిఐ బిసిహెచ్.స్వామి నాయుడు, ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ అప్పల నాయుడు, కరస్పాండెంట్ నాగ ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలి

## - ఎమ్మెల్యే కంబాల జోగులు

రాజాం: సంక్రాంతి పండగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు.సోమవారం వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంవద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో బోగి, సంక్రాంతి, కనుమ పండగలు జరుపుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పాలవలస శ్రీనివాసరావు, లావేటి రాజగోపాలరావు, వంజరాపు విజయకుమార్, యాలాల వెంకటేష్ తదీతరులు పాల్గొన్నారు.

# యానాం పోలీసువారి హెచ్చరిక

యానాం : సంక్రాంతి సందర్భముగా యానం నియోజకవర్గంలో కోడి పందాలు గాని, పేకాట, అనధికారికంగా మద్యం అమ్మకాలు తదితర వంటివి నిషేధించుటమైనది. కావున ఇందుకు వ్యతిరేకంగా ఎవరైనా కోడి పందాలు, పేకాట, మద్యం అమ్మకాలు తదితర వాటికి పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## కోటవురట్లలో పల్స్ పోలియోకు

# 2393 మంది పిల్లల గుర్తింపు

కోటవురట్ల : కోటవురట్ల మండలంలో పల్స్ పోలియో చుక్కలు వేయడానికి 2393 మంది పిల్లలు గుర్తించినట్లు పల్స్ పోలియో పర్యవేక్షణ అధికారిణి డాక్టర్ ఉమాదేవి తెలిపారు. కోటవురట్ల మండలం పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు వైద్య ఆరోగ్య సిబ్బందికి ఈ నెల 19న పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోటవురట్ల మండలంలో 38 గ్రామాల్లో 40 కేంద్రాలు ఏర్పాటు చేసి పోలియో చుక్కలు వేయడానికి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు 64 మంది సూపర్‌వైజర్లని నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఒ అప్పలనాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టా ఉన్నా షెడ్డు కూల్చేశారు



పట్టా చూపుతున్న బాధితులు

గొలుగొండ : ఇంటి స్థలానికి సంబంధించి పట్టా ఉన్నా రేకుల షెడ్డును కూల్చివేయడం అన్యాయమని బాధితురాలు సుర్ల రాజకుమారి ఆవేదన వ్యక్తం చేశారు. రాజకుమారికి భర్త మృతి చెందటంతో 12 సంవత్సరాల క్రితం పట్టా మంజూరు చేశారు. దీంతో ఆ స్థలంలో ఆమె పశువుల షెడ్డు ఏర్పాటు చేసుకుంది. అయితే సర్వే నెంబరు 61లో 131 ఎకరాలు హైస్కూల్‌కు కేటాయించారని, ఇందులో ఉన్న ఆక్రమణలు తొలగించాలని వైసిపి మండల నాయకులు సుర్ల గిరిబాబు ఇటీవల రిలే నిరాహారదీక్ష చేసిన విషయం తెలిసిందే. సర్వే నెంబరు 61లో 131 ఎకరాల హైస్కూల్‌కు కేటాయించారని, ఇందులో ఉన్న ఆక్రమణలు తొలగించాలని దీక్ష చేశారు. దీంతో రెవెన్యూ అధికారులు ఆక్రమణలతో పాటు పట్టా మంజూరు చేసిన స్థలంలో ఏర్పాటు చేసుకున్న రేకుల షెడ్డును సైతం తొలగించడంతో రాజకుమారి ఆవేదన వ్యక్తం చేస్తుంది. తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# గ్రామాల్లో మేలుకొలుపు కార్యక్రమం

గొలుగొండ : ధనుర్మాసం సందర్భంగా గ్రామాల్లో మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించారు. నాగాపురం, గొలుగొండ, లింగంపేట, చిన్నయ్యపాలెం, జోగుంపేట తదతర గ్రామాల్లో ప్రతీ రోజు తెల్లవారుజామున మేలుకొలుపు నిర్వహిస్తున్నారు. గ్రామస్థులు తెల్లవారుజామున సీతారాముల విగ్రహాలతో రామకీర్తనలో గ్రామ వీధుల్లో తిరుగుతున్నారు. ప్రతీ గ్రామంలో ఉత్సాహంగా ఈ మేలుకొలుపు నిర్వహించడం వలన సంక్రాంతి శోభ వస్తుందని భజన సంఘం ప్రతినిధులు అంటున్నారు. మరో రెండు రోజుల్లో ఈ మేలుకొలుపు సంబరాలు పూర్తవుతాయి. సంక్రాంతి రోజున రామాలయం వద్ద ప్రత్యేక భజనా కార్యక్రమాలు నిర్వహించి ఈ మేలుకొలుపు విరమించడం జరుగుతుంది.

# మాధవనగరంలో ముగ్గుల పోటీలు



నాతవరం : సంక్రాంతి పండుగ పురస్కరించుకొని నాతవరం మన గ్రోమోర్ ఆధ్వర్యంలో మాధవనగరం గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు అధిక సంఖ్యలో మహిళలు, యువతులు పాల్గొన్నారు. వీరు వేసిన ముగ్గులు అందర్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రోమోర్ ఏరియా మేనేజర్ కిరణ్, స్టోర్ మేనేజర్ వెంకట అప్పారావు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

మొదటి పేజీ తరువాయి

## శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు



విప్లవాత్మక, సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. అభివ ృద్ధిలో వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలను అభివ ృద్ధి చేయాలన్నదే సీఎం జగన్ ఆలోచన అని చెప్పారు. రాజకీయ లబ్ధికోసం రాజధాని ప్రజలను ప్రతిపక్ష నేత చంద్రబాబు రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబుకు ఉదయం లేచిందే మొదలు రాజకీయం కావాలని.. అదే బాటలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కూడా నడుస్తున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబును నమ్మొద్దని.. ఆయనది వాడుకుని వదిలేసే నైజం అని.. పవన్‌ను కూడా అలాగే చేస్తారని తెలిపారు. అమరావతి రైతులకు సీఎం జగన్ న్యాయం చేస్తారని వెల్లడించారు.

అందరికీ నవరత్నాలు..

ప్రజలందరికి నవరత్న పథకాలు అందించాలనే సంకల్పంతో సీఎం జగన్ ఉన్నారని కలెక్టర్ వినయ్ చంద్ తెలిపారు. సంక్రాంతి పండగ అంటే సంప్రదాయం గా తరతరాలుగా వస్తున్న ఆచారం అని పేర్కొన్నారు. ఆ ఆచారాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

ప్రతీ ఇంటా సంక్రాంతి..

ప్రజలంతా సంతోషంగా ఉండాలని సీఎం జగన్ భావిస్తున్నారని జీవీఎంసీ కమిషనర్ సృజన అన్నారు. ప్రతీ ఇంటికీ సంక్రాంతి ఆనందాన్ని తీసుకెళ్ళాలని ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని తెలిపారు.

## అన్ని ప్రాంతాలూ అభివృద్ధి చెందాలంటే వికేంద్రీకరణ జరగాల్సిందే

అన్ని ప్రాంతాలు అభివ ృద్ధి చెందాలంటే వికేంద్రీకరణ జరగాలని నాడు శివరామక ృష్ణన్.. చంద్రబాబుకు లేఖ రాయలేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అభివ ృద్ధి చెందిన 8 నగరాలు ఉండగా అమరావతి పేరుతో కొత్త నగరమెందుకని ప్రశ్నించారు. రాజధాని నిర్మాణానికి రూ. 6 లక్షల కోట్లు ఖర్చు అవుతాయని 14వ ఆర్థిక సంఘానికి చంద్రబాబు తిరుపతిలో లేఖ ఇవ్వలేదా అని, మరి ఇప్పుడు అమరావతి కోసం ఏమీ ఖర్చు చేయాల్సిన అవసరం లేదని చంద్రబాబు ఎలా చెబుతారని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని వనరులను తాకట్టు పెట్టి.. ఇప్పుడు అమరావతి నిర్మాణమంటే ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలు పూర్తిగా నష్టపోతాయన్నారు. అమవరావతి వెనుక అన్ని రియల్ ఎస్టేట్ ప్రయోజనాలే కన్పిస్తున్నాయని, ఎంపిక చేసిన సంస్థలు, వ్యక్తుల కోసమే అమరావతి నిర్మాణం తప్ప... ప్రజల రాజధాని కాదని పేర్కొన్నారు.

కాగా.. టీడీపీ అధినేత చంద్రబాబు మొదటి నుంచి రాయలసీమ వ్యతిరేకి అని, నాడు వైఎస్సార్ పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు వెడల్పు పెంచడానికి ప్రయత్నిస్తే బాబు అడ్డుకోలేదా అంటూ మండిపడ్డారు. శ్రీశైలం ప్రాజెక్టు కనీస నీటిమట్టం కోసం వైఎస్సార్ తీసుకున్న నిర్ణయాలను ఆయన వ్యతిరేకించలేదా అని ప్రశ్నించారు. ప్రధాని శంఖుస్థాపన చేసిన అమరావతిని ఎలా మారుస్తారంటూ ప్రశ్నిస్తున్న చంద్రబాబు... మరి ప్రధాని మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా శంఖుస్థాపన చేసిన మన్నవరాన్ని తరలించ లేదా అని ధ్వజమెత్తారు. రాయలసీమ టీడీపీ నేతలు అమరావతి బానిసలలా వ్యవహరిస్తున్నారని, బాబు పర్యటనలపై ప్రజలు తీవ్ర అసంత ృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. చంద్రబాబు పర్యటనలను అడ్డుకుంటామని, రూ. 25వేల కోట్లతో రాయలసీమ ప్రాజెక్టులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంఖుస్థాపనలు కూడా చేశారని తెలిపారు. అభివ ృద్ధి వికేంద్రీకరణ జరిగితే ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలు అభివ ృద్ధిని సాధిస్తాయన్నారు.

## విశాఖపై చంద్రబాబు విషం కక్కుతున్నారు..

పరిపాలనా రాజధానిగా సేవలందించేందుకు విశాఖకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని చెప్పారు. ముంబై, చెన్నై తరహాలో అభివ ృద్ధి చెందే అవకాశం విశాఖకే ఉందన్నారు. నాలుగు రకాల రవాణా మార్గాలు విశాఖకు మాత్రమే ఉన్నాయని చెప్పారు. ఐఐటీ నిపుణులు కూడా అమరావతిలో భారీ నిర్మాణాలు సరికాదని చెప్పారని వివరించారు.

అడగకుండానే ఇచ్చే నేత ఆయన..

అడిగినా ఇవ్వని నాయకుడు చంద్రబాబు అయితే.. అడగకుండానే ఇచ్చే నాయకుడు వైఎస్ జగన్ అని వీరభద్రరావు పేర్కొన్నారు. మూడు ప్రాంతాలను అభివ ృద్ధి చేయాలన్నదే వైఎస్ జగన్ ఆలోచన అని చెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఆయనపై పోటీ చేస్తానని చెప్పిన చంద్రబాబు.. పార్టీ ఓడిపోవడంతో పదవి కోసం ఎన్టీఆర్ చుట్టు తిరిగారని విమర్శించారు. కూతురు కోసం చంద్రబాబును పార్టీలోకి తీసుకుని చివరికి..అతని చేతిలోనే ఎన్టీఆర్ మోసపోయారని తెలిపారు.

## ఒడిశా సీఎంను కలిసిన

# స్వామి స్వాత్మానందేంద్ర



భువనేశ్వర్: విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి భువనేశ్వర్ లో పర్యటించారు.

ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ కుమార్ పట్నాయక్ నివాసంలో సోమవారం ఆయనను కలిసారు. విశాఖ శారదాపీఠం వార్షికోత్సవాల ఆహ్వాన పత్రికను ముఖ్యమంత్రికి అందజేశారు. వార్షికోత్సవాల సందర్భంగా పీఠం నిర్వహించే కార్యక్రమాల వివరాలను సీఎంకు తెలిపారు. హైందవ ధర్మ వ్యాప్తికి దక్షిణాది రాష్ట్రాల్లో విశాఖ శారదాపీఠం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా నవీన్ పట్నాయక్ కు వివరించారు.

### మంత్రి కృష్ణదాస్ సంక్రాంతి శుభాకాంక్షలు

శ్రీకాకుళం: జిల్లా ప్రజలకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి ధర్మాన క ృష్ణదాస్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. సోమవారం సాయంత్రం మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో సంక్రాంతి సకల శుభాలు తేవాలని, సౌభ్రాత ృత్వం, సౌభాగ్యం వెల్లివిరియాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వరుసగా ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో ప్రజలంతా ఈ సంక్రాంతిని ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారని ఆ ప్రకటనలో క ృష్ణదాస్ పేర్కొన్నారు.

# జనసేన నాయకులపై దాడి అప్రజాస్వామికం

నాతవరం : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యల చేసిన ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా కాకినాడలో ఏర్పాటు చేసిన నిరసన కార్య క్రమంకు హాజరైన విశాఖజిల్లా భీమిలి నియోజకవర్గ జనసేన నాయకులు సందీప్ పంచకర్లపై దాడి అనును షమని నర్సీపట్నం నియోజకవర్గ జనసేన నాయకులు రాజాన వీరసూర్యచంద్ర ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు ప్రజలు హర్షించరన్నారు. అధినేతపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై శాంతి యుతంగా నిరసన చేస్తున్న వారిపై దాడులను ప్రజలు గమనిస్తున్నారని అది గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు. రాబోయే సంస్థాగత ఎన్నికల ముందు ఇలాంటి వాతావరణం అవసరమా అని ప్రశ్నించారు. ఘర్షణ పూరిత వాతావరణం సమాజానికి అంత మంచిది కాదన్నారు. ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డిపై చర్యలు తీసు కోవాలని శాంతియుత నిరసన చేస్తున్న జనసేన వీర మహిళలపై కూడా దాడి చేయడం అత్యంత అమానుషమన్నారు. ఈ విషయం పై వెంటనే విచారణ జరిపి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న జనసేన నాయకులు సూర్యచంద్ర

ఈ కార్యక్రమంలో నాయకులు వూడి చక్రవర్తి, నర్సీపట్నం టౌన్ నాయకులు అద్దేపల్లి గణేష్, కొప్పాక కళ్యాణ్, ద్వారపూడి జగదీష్, నాతవరం మండల నాయకులు గుడివాడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన మేలుకొలుపు ఉత్సవాలు



చోడవరం: ధనుర్మాసోత్సవాలలో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో గత నెల రోజుల నుంచి చేపడుతున్న మేల్కొలుపు ఉత్సవాలు (నేడు) మంగళవారంతో ఘనంగా ముగిశాయి. ధనుర్మాసం నెల రోజులు తెల్లవారు జామునే లేచి పుణ్యస్నానాలు ఆచరించి గ్రామంలోని పలు వీధులలో భక్తి భజనలు, రామనామ సంకీర్తణలు నిర్వహించి అనంతరాయం, స్థానిక రామాలయం, గ్రామ దేవతల ఆలయాలలో పూజలు నిర్వహించేవారు. మండలంలోని గజపతినగరం, అంభేరుపురం, భోగాపురం, నర్సాపురం, శేమునాపల్లి, లక్కవరం, జి.జగన్నాథ పురం, గవరవరం, గౌరీపట్నం తదితర గ్రామాలలో మేల్కొలుపు ఉత్సవాలు భక్తిశ్రద్దలతో నిర్వహిం చారు. గజపతినగరంలో జరిగిన మేల్కొలుపు కార్యక్రమంలో రామాలయం అర్చకులు వల్లభ వఝుల కృష్ణమాఛార్యులు, మాజీ సర్పంచ్‌లు కనిశెట్టి రామునాయుడు, మళ్ళ శ్రీనివాసరావు, పీలా రామ అప్పలనాయుడు, బుద్దా రామకృష్ణ, పిఎసిఎస్ డైరెక్టర్ సురేష్, శరగడం శంకర్‌రావు, ఆళ్ళ రామకృష్ణ, సుమారు రెండువందలకు పైగా మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు కార్యక్రమం ద్వారా
# పాఠశాలల అభివృద్ధి

నర్సీపట్నం: నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు.

సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పెదబడ్డేపల్లిలో గల జిల్లా పరిషత్ హైస్కూల్, ఎంపిపి స్కూల్‌లో మన బడి నాడు నేడు కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పాఠశాలలో అభివృద్ధికి రూ. 23.44 లక్షలు మంజూరు అయిందన్నారు.

హైస్కూల్‌లో రూ.65లక్షలు మంజూరు చేశారన్నారు. ఎంపికైన పాఠశాలల్లో తొమ్మిది రకాల పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ సన్యాసిపాత్రుడు, మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద 157వ జయంతి



గాజువాక: రాష్ట్ర భాజాపా కార్యనిర్వహక కార్యదర్శి పొలిమేర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గాజువాక డిపో సమీపం వద్ద స్వామి వివేకానంద 157వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పశ్చిమ నియోజకవర్గ భాజపా శ్రేణులు వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ మాధవ్ పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,అనంతరం రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామి వివేకానందు డు భారత మాతకు ముద్దు బిడ్డని, యువతకు మార్గదర్శి అని కొనియాడారు. విదేశాలలో భారత దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు.ఆయన చూపిన మార్గం లో యువత నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాజాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపురంలో ఈ నెల 18న ఎడ్లబండి పరుగు పందాలు

చోడవరం: మండలంలోని నర్సాపురం గ్రామంలో ఈ నెల 18 న మరిడిమాంబ అమ్మవారి తీర్థమహోత్సవం సందర్భంగా ఎడ్ల బండి పరుగు పందాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఆ రోజు ఉదయం నుంచి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఎడ్లబండి పరుగు పందాలు ఉంటాయన్నారు. విజేతలకు 10, 016, 8016, 6016,4016, 3016, 2016 నగదు బహుమతులు ఉంటాయన్నారు. ఆశక్తి గల వారు 100 రూపాయలు నామినేషన్ అదే రోజున చెల్లించి పోటీలలో పాల్గొనాలన్నారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా డాన్స్ బేబి డాన్స్ పోటీలు ఉంటాయని తెలిపారు.

## కాండ్రేగుల చందు ఆధ్వర్యంలో
# వృద్ధులకు చీరలు పంపిణీ



అనకాపల్లి: మండలంలోని నాగుల పల్లి గ్రామంలో సోమవారం వైసీపీ నాయకుడు కాండ్రేగుల చందు ఆధ్వర్యంలో వృద్ధులకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాండ్రేగుల నూకరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో సంక్రాంతి పండుగ రెండు రోజులు ముందే వచ్చిందని దానికి కారణం ముఖ్యమంత్రి జగన్ అమలు చేసిన అమ్మఒడి పథకం అని అలాగే తన వంతు సేవా కార్యక్రమంలో భాగంగా పండుగపూట వృద్ధులు, అక్కలు, నిరుపేదలు చీరలు కట్టుకోవాలనే ఆలోచనతో కాండ్రేగుల చందు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం ఆనందదాయకమన్నారు. భవిష్యత్తులో చందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని అందుకు మీ ఆశీస్సులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆడారి అచ్చం నాయుడు, ఉమామహేశ్వరరావు, చందు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ హిందీ ప్రేమీ మండలి ఆద్వర్యంలో స్వామి వివేకానంద 157 జయంతి



భీమునిపట్నం: స్థానిక ఆదర్శ హిందీ ప్రేమీ మండలి భీమిలి వారి ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కాళ్ళ. సూర్య రామకృష్ణారావు అధ్యక్షతన ఆదర్శ హిందీ ప్రేమీ మండలి కార్యాలయ ప్రాంగణంలో స్వామి వివేకానంద 157వ జయంతి సందర్భంగా ఆదర్శ హిందీ ప్రేమీ మండలి గౌరవాధ్యక్షుడు గంట నూకరాజు వివే కానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన చిత్రాలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రేమీ మండలి అధ్యక్షుడు కృష్ణారావు మాట్లాడుతూ వివేకానంద జీవిత చరిత్ర లోని కొన్ని ముఖ్య ఘట్టాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి అవంతి



భీమునిపట్నం : భీమిలి మండలం టి.నగరపాలెం గ్రామంలో పలు అభివృద్ధి పనులను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి) టి.నగరపాలెం గ్రామంలో సుమారు 45 లక్షలతో సచివాలయం భవనం మరియు 26.40 సి.సి డ్రైన్స్‌ను, బోడ మెట్టపాలెంలో 38.00 లక్షలతో సి.సి రోడ్లు మరియు 1.25 లక్షలతో సి.సి డ్రైన్స్, దాకమర్రి పంచాయితీలో 40.00 లక్షలతో గ్రామ సచివాలయం మరియు 20.69 లక్షలతో సి.సి డ్రైన్స్ మరియు సి.సి రోడ్లు, మజ్జిపేటలో 40.30 లక్షలతో గ్రామ సచివాలయం, 33.00 లక్షలతో సి.సి డ్రైన్స్ మరియు సి.సి రోడ్స్ లను సోమవారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్బంగా మంత్రి అవంతి శ్రీనివాస రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించాలని, ప్రభుత్వ పథకాలు ప్రతీ పేద వానికి అందించే బాద్యత తీసుకోవాలని సచివాలయం ఉద్యోగులకు సూచించారు. ఈ కార్య క్రమంలో వై సిపి నాయుకులు అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో అప్పారావుకు బంగారు పతకం



గాజువాక: ఛాతీసుఘడ్ రాయపూర్‌లో నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ (ఇండియా) ఆధ్వర్యంలో ఈనెల 10, 11 తేదీలలో జరిగిన జాతీయస్థాయి బెంచ్ ప్రెస్, డెడ్ లిఫ్ట్ ఛాంపియన్‌షిప్ 2020 పోటీలలో స్టీల్ ప్లాంట్ క్రీడాకారులు పాల్గొని విజయం సాదించారు. వీరిలో బ్లాస్ట్ ఫర్నేస్ డిపార్ట్మెంట్ లో సీనియర్ ఫోరెమెన్ గా విధులు నిర్వహిస్తున్న అండిబోయిన అప్పారావు 93 కేటగిరి విభాగంలో 100 కేజీల బరువును ఎత్తి బంగారు పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలలో పాల్గొని బంగారు పతకాన్ని సాధించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అప్పారావుకు సహ కార్మికులు, స్థానికులు, స్నేహితులు, అభిమానులు అభినందనలు తెలిపారు. ఈ పోటీలలో సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారని నిర్వహుకులు తెలిపారు.

## ఘనంగా వివేకానందుని జయంతి వేడుకలు




విశాఖ సిటీ: వన్ టౌన్ శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ స్వామి వివేకానంద 157వ జయంతోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం భారీగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆధ్యాత్మిక, భక్తి గీతాలకు చిన్నారులు చేసిన సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్సీ మాధవ్, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్, లీడర్ దినపత్రిక ఎడిటర్ వి.వి.రమణమూర్తి, వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, వన్‌టౌన్ సిఐ చంద్రశేఖర్, డాక్టర్ జిఎస్ఎన్ రాజు, గీతా ప్రచార సమితి అధ్యక్షుడు కృష్ణమూర్తి, సలీం తదితర పెద్దలు పేదలకు దుప్పట్లు, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. చిన్నారులకు బహుమతులు అందజేశారు. సూరాడ అప్పారావు, డి.ఎస్.అగర్వాల్, ఎం.ఎస్.ఎన్.పాత్రుడు, దూడ రాజు, దొడ్డ సత్తిబాబు, పోలవరపు అప్పలకొండ, ఉమ్మడి ఎల్లాజీ, భవాని నాగమణి, రత్న, రాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిర్మూలనే ధ్యేయంగా దివీస్ కంపెనీ వినూత్న కార్య క్రమం



బీమునిపట్నం: భీమిలిమండలం చిప్పాడ గ్రామంలో ఉన్న దివీస్ కంపిని వారు ఒక విన్నూత కార్య క్రమాన్ని రూపొందించారు. ప్లాస్టిక్ నిర్మూలనే ధ్యేయంగా ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్, పాల ప్యాకెట్ కవర్స్ వాటర్ ప్యాకెట్ కవర్స్ ప్లాస్టిక్ గ్లాస్ తీసుకువచ్చి మీ పరిసర ప్రాంతాల్లో నిర్దేశించిన ప్రాంతాలలో ఒక కేజీ ప్లాస్టిక్ వ్యర్థాలను ఇచ్చి 30 రూపాయల విలువైన కూపన్ లేదా బియ్యం తీసుకోవచ్చని దివిస్ యాజమాన్యం కి చుట్టుపక్కల ఉన్న ప్రజలందరూ ప్లాస్టిక్ నిర్మూలనే ధ్యేయంగా అందరూ సహకరించాలని దివీస్ యాజమాన్యం కోరారు. ఈ కార్యక్రమం లో దివీస్ సి ఎస్ ఆర్ అధికారులు ఇ శ్రీ నాగరాజు, జె వి మోహన రావు, టి వెంకట్, వాలంటీర్ చంద్ర శేఖర్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## జివియంసి స్పందనకు 74 పిర్యాదులు



విశాఖపట్నం: జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వ హించే స్పందన కార్యక్రమానికి మొత్తం 74 ఫిర్యాదులు అందా యి. జివియంసి అదనపు కమిష నర్ ఆర్ సోమన్నారాయణ ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదే శించారు. పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 38, ఒకటవ జోన్‌కు సంబంధించి 4, మూడవ జోన్‌కు సంబంధించి ఒకటి, నాలుగవ జోన్‌కు సంబంధించి రెండు , ఐదవ జోన్‌కు సంబంధించి 23, ఆరవ జోన్‌కు సంబంధించి 6 ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 12, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 8, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 14, హార్టికల్చర్ విభాగానికి సంబంధించి 2, అదనపు కమిషనర్-3 కు సంబంధించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 9, యుసిడి విభాగానికి సంబంధించి 3, జె.డి మరియు ఎఫ్ఎ అండ్ ఎఓ (ఎఫ్ఎసి) కు సంబంధించి 3, ఇతరులకు సంబంధించి 22 పిర్యాదులు అందాయి.



## పాత్రికేయురాలిపై దాడి చేసినవారిని వెంటనే అరెస్ట్ చేయాలి

కాకినాడ: ప్రజాశక్తి కాకినాడ విలేఖరి జుత్తుక నాగజ్యోతిపై ఆదివారం దాడి చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకత్వం తీవ్రంగా ఖండించింది. ఎస్పీనాయీం హస్మిని సోమవారం కలిసి ఈమేరకు ఏపిడబ్ల్యూజెఎఫ్ ప్రతినిధి బృందం ఒక వినతిపత్రాన్ని అందజేసింది.

విధి నిర్వహణలో బాగంగా వార్తను సేకరించే నిమిత్తం వెళ్లిన నాగజ్యోతిపై ఈ విధంగా దాడి చేయడాన్ని తమ యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందని ప్రతినిధి బృందం ఎస్పీకి స్పష్టంజేసింది.ఈ విధమైన దాడికి పాల్పడిన వారిపై నాన్ బెయిల్‌బుల్ కేసు నమోదు చేసి, తక్షణం అరెస్టు చేయాలని ఫెడరేషన్ ప్రతినిధులు ఎస్పీని కోరారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితురాలికి న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలను పునరావృతం కాకుండా చూస్తామని కూడా ఎస్పీ తెలియజేసారు

ఎస్పీని కలిసి వినతిపత్రాన్ని సముర్పించిన వారిలో ఏపిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాతాడ నవీన్‌రాజ్, జిల్లా అధ్యక్షులు అల్లుమల్లు ఏలియా, జిల్లా ప్రధానకార్యదర్శి షేక్‌సలీమ్, జిల్లా సభ్యులు లక్ష్మినారాయణ; వారణాసి శ్రీనివాసరరావు, సాయి పెరుమాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ కమిషనర్‌కు 6 ఫిర్యాదులు

విశాఖపట్నం: జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 6 ఫిర్యాదులు అందాయి. జివియంసి ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి ఒకటి, రెండవ జోన్‌కు సంబంధించి ఒకటి, మూడవ జోన్‌కు సంబంధించి ఒకటి, ఐదవ జోన్‌కు సంబంధించి 2, అనకాపల్లి జోన్‌కు సంబంధించి ఒకటి ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

## అమ్మఒడితోనే నిజమైన సంక్రాంతి

అమలాపురం: అమ్మఒడి పథకంతోనే ఆడపడుచులకు నిజమైన సంక్రాంతి అని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ,ఎస్టీ కమీషన్ ఛైర్మన్ కారెం శివాజీ పిలుపునిచ్చారు. అమ్మఒడి పథకం క్రింద ప్రతీ పేదింటి మహిళా తన పిల్లలను సరస్వతీ పుత్రులుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కొండంత అండగా నిలిచారని ఆయన కొనియాడారు. పట్టణంలో జగనన్న చిత్రపటానికి కోనసీమ సంప్రదాయ పద్దతిలో జరిగిన నారికళ జలాభిషేక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవశేష ఆంధ్రప్రదేశ్‌ను అధికార వికేంద్రీకరణ దిశగా మూడు రాజధానుల ఏర్పాటు దిశగా సమగ్రాభివృద్ధికి బాటలు వేయడం హర్షనీయమన్నారు.

# విజయభాను సంపాదకీయం

## జీవనదికి జలహారం

ప్రాణహిత గోదావరి నదీజలాలను బీడు భూములకు తరలించి కోటి ఎకరాల మాగాణంతో తెలంగాణ రాష్ట్రాన్ని సుసంపన్నం చేసుకుందాం. రాష్ట్ర సాధన ఉద్యమకాలం నాటి ఆశలను చిగురింపజేయడంలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకాలు రాష్ట్ర ప్రజల కళ్లముందు ప్రత్యక్ష్యంగా సాక్షాత్కారమవుతున్నది. ఈ శుభతరుణంలోనే ఈ జీవ నదులకు జలహారంగా మానేరు ఉప నదీజలాల వినియోగానికి సంబంధించిన సంపూర్ణ ప్రణాళికను ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవలి మిడ్‌మానేర్ పర్యటన సందర్భంగా కరీంనగర్‌లో ప్రకటించడం ఎవ్వరి ఊహలకు అందని హఠాత్‌పరిణామం! డిసెంబరు 30 నాడు ఉదయం 9 గంటలకు ప్రగతిభవన్ నుంచి బయల్దేరి భూమ్యాకాశాలను కలుపుతున్న సరళరేఖలా సముద్రాన్ని తలపిస్తూ, 25 టీఎంసీల నీటి నిల్వతో తొణికిసలాడుతున్న మిడ్‌మానేరు ప్రాజెక్టుకు జలహారతి సమర్పించుకొని సాయంత్రం ఐదు గంటలకు కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశం ముగిసేదాకా అంటే దాదాపు 8 గంటల సుదీర్ఘ సమయంలో తెలంగాణ ప్రజల కన్నీళ్లు తుడువడానికి ప్రాణహిత గోదావరి నదుల నీళ్లను ఎట్లా వినియోగించుకోవాలనే ధ్యాస తప్ప మరో అంశాన్ని ప్రస్తావించని ముఖ్యమంత్రి దీక్షాదక్షతలు, అకుంఠితమైన పట్టుద ల, అనితరసాధ్యమైన క ృషిని ప్రత్యక్షంగా చూస్తున్నప్పుడు మొట్టమొదటిసారిగా ఆయన పక్కనే కూర్చొని ప్రయాణించే అవకాశం కలిగినందుకు పులకరించిపోయాను. పకడ్బందీ ప్రణాళికతో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అద్దం పడుతూ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా వేలాదిమంది సాగునీటి ఇంజినీర్ల పర్యవేక్షణలో రూపుదిద్దుకున్న కాళేశ్వరం ప్రాజెక్టులు జలకళతో ఉట్టిపడుతున్న అద్భుత ద ృశ్యమాలికలను చూస్తు న్న సంభ్రమాశ్చర్యాల నుంచి ప్రజలు ఇంకా తేరుకోలేదు. ఈ సమయంలోనే మానేరు పరీవాహక ప్రాంతంలోని చిన్న నీటి వనరుల వినియోగ ప్రయోజనాని కి సంబంధించిన ప్రణాళికను ప్రకటించిన ముఖ్యమంత్రి నూతన సంవత్సర ఆరంభంలోనే రాష్ట్ర ప్రజల్లో కొత్త ఆశలను చిగురింపజేసారు! పూర్వపు కరీంనగర్ జిల్లాను ప్రధాన కేంద్రకంగా నేల నాలుగు చెరుగులా విస్తరించుకున్న నాలుగు జలధారలు తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన తాగు, సాగు, పారిశ్రామిక అవసరాలకు నాడీ మండలంగా పనిచేస్తున్నాయి. ఇందులో శ్రీరాంసాగర్ సాగునీటి ప్రాజెక్టుకు అనుసంధానంగా నిర్మించుకున్న కాకతీయ కాలువ, గోదావరి నదీ మిగులు జలాల వినియోగానికి సంబంధించిన వరద కాలువ, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి బ్యారేజీలతో కూడుకున్న ప్రాణహిత గోదావరి నదులు, గోదావరికి ఉపనదిగా ప్రవహిస్తున్న మానేరు నది ముఖ్యమైనవి. సాగునీటి సమస్యతో సతమతమవుతున్న ఉత్తర తెలంగాణ జిల్లాల వ్యవసాయ రంగాన్ని సమూలంగా మార్చివేసిన కాకతీయ కాలువ నిజామాబా ద్, కరీంనగర్, వరంగల్లు, ఖమ్మం, నల్గొండ జిల్లాల రూపురేఖలను మార్చివేయడంలో ప్రధాన భూమికను పోషించింది. సగటున ప్రతి మూడేండ్ల కోసారి గోదావరి నదికి వచ్చే వరదల కారణంగా పొంగి పొర్లే ప్రవాహనీటిని మళ్లించుకునేందుకు ఉద్దేశించిన గోదావరి వరద కాలువ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవన పథకానికి అనుసంధానకర్తగా మారింది. ప్రాణహిత ఉప నదీజలాలను, గోదావరి నది వరద జలాల ను వినియోగించుకోవడంలో మేడిగడ్డ అన్నారం సుందిళ్ల, ఎల్లంపల్లి బ్యారేజీలు ముఖ్యపాత్రను నిర్వర్తిస్తున్నాయి. శ్రీరాంసాగర్ చివరి ఆయకట్టును స్థిరీకరించడంలోనూ, కొత్త ఆయకట్టును సాగు యోగ్యం చేయడంలోనూ, గోదావరి వరద నీటిని ఒడిసి పట్టుకోవడంలోనూ మిడ్‌మా నేరు జలాశయం ప్రధాన కేంద్రంగా ఉపయోగపడుతున్నది. ప్రాణహిత గోదావరి నదీజలాల వినియోగానికి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించుకున్న కాళేశ్వరం ప్రాజెక్టుల (మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి) ఫలితంగా సుమారు 148 కి.మీ. పొడవునా గోదావరినది నిరంతరంగా బ్యాక్‌వాటర్‌తో నిండి ఉంటుంది. గోదావరి నదికి దిగువన చేపట్టిన తుపాకులగూడెం ప్రాజెక్టు నుంచి సుమారు 24 కిలోమీటర్లు, మరో రెండేండ్ల తర్వాత నిర్మించాలని ప్రతిపాదించిన దుమ్ముగూడెం ప్రాజెక్టు వల్ల మరో 75 కిలోమీటర్ల పొడవునా గోదావరి నది బ్యాక్ వాటర్‌తో నిండి ఉంటుంది. అంటే మొత్తం గోదావరి నది దుమ్ముగూడెం నుంచి శ్రీరాంసాగర్ ఎగువ ప్రాంతం వరకు సుమారు 280 కిలోమీటర్ల మేరకు నీటి నిల్వతో సజీవంగా ఉంటుంది. శ్రీరాంసాగర్‌కు మరోవైపున సదర్‌మాట్ జలాశయంతో 17 కిలోమీటర్లు, పెన్‌గంగాపై నిర్మించిన చనఖా-కొరట బ్యారేజీతో మరో 30 కిలోమీటర్లు, మిడ్‌మానేరు దగ్గర 20 కిలోమీటర్లు, ఎగువ మానేరు, దిగువ మానేరు జలాశయాలతో మరో 20 కిలోమీటర్ల విస్తీర్ణంలో మనకు నిలువనీరు అందుబాటులో ఉంటుంది.

## సంక్రాంతి సంబరాలతో మున్సిపల్ గ్రౌండ్ కళకళ



శ్రీకాకుళం: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో భాగంగా స్థానిక ఎన్.టి.ఆర్. మున్సిపల్ గ్రౌండ్ లో ప్రభుత్వ యంత్రాంగం నిర్వహించిన. సంక్రాంతి సంబరాలు సోమవారం ఉదయం ప్రారంభమైయ్యాయి. తెలుగు తనం ఉట్టిపడేలా మున్సిపల్ మైదానం కలకలలాడింది. గ్రామీణ క్రీడలు కబ్బడీ, కోకో, వాలీబాల్, సంగిడీలు, వెయిట్ లిఫ్టింగ్ పోటీలు, రంగవల్లికలు, సంప్రదాయ పిండి వంటకాల పోటీలు నిర్వహించారు. చిన్నపిల్లలతో విచిత్రవేషదారణ, సంప్రదాయ దుస్తులు పోటీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జె. నివాస్ సంగిడీల పోటీలను ప్రారంభించి పోటీలను తిలకించారు. 80కేజీల విభాగంలో ఒప్పంగి గ్రామానికి చెందిన గేదెల సత్యన్నారాయణ సంగిడీని ఒంటి చేతితో గాలిలోనికి తెల్చి ప్రేక్షకులను అబ్బుర పరిచారు. 160 కేజీల విభాగంలో నిమ్మాడ గ్రామానికి చెందిన ఆవల గోవిందరావు సంగిడీని భుజాలుపైకి లేపి 14 గుంజీలను తీసి విజేతగా నిలిచారు.

ముందుగా సంక్రాంతి సోభాయాత్ర కోడి రామ్మూర్తి స్టేడియం వద్ద ప్రారంభించబడి తెలుగు సంప్రదాయ కలలు అయిన చెక్కభజనలు, చెంచున ృత్యం, కోలాటం, ధింసా, డప్పు వాయిద్యం, తప్పెటగుల్లు, పులివేషాలుతో సోభాయాత్ర కొనసాగి ఎన్.టి.ఆర్. మున్సిపల్ మైదానమునకు చేరుకుంది. అనంతరం పిండి వంటకాలు, రంగవల్లులు, విచిత్ర వేషదారణ తదితర పోటీల్లో ప్రథమ బహుమతి గెలుపొందిన విజేతలకు రూ.10 వేలు, రెండవ బహుమతి గెలిపొందిన విజేతలకు రూ.5 వేలు, మూడవ బహుమతి గెలుపొందిన విజేతలకు రూ. 3 వేలు చొప్పున జిల్లా కలెక్టర్ జె. నివాస్, జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్-2 ఆర్. గున్నయ్య బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు విజయవంతంగా నిర్వహించడానికి కృషిచేసిన లైన్స్ క్లబ్, శివాణి ఇంజనీరింగ్, రెడ్ క్రాస్, స్వచ్ఛంద సంస్థతల ప్రతినిధులు, జిల్లా అధికారులను అభినందించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రంగవల్లికలు పోటీలో ప్రధమ బహుమతి మొసలికంటి ఆషాప్రవీణకుమారి, ద్వితీయ బత్తుల ద్రాక్షాయిణి, త ృతీయ కరుమూజు అమ్మాజీ గెలుపొందారు. సంప్రదాయ వంటలపోటీలో చక్కెరపొంగళి వంటకంలో ప్రధమ బహుమతి కె. కమలమ్మ, పెసరబూరెలు వంటకంలో ద్వితీయ బహుమతి బి. ఇందిర, బొబ్బట్లు వంటకంలో త ృతీయ బహుమతి ఆర్. రేణుకాదేవి గెలుపొందారు. పేషన్ షో కిడ్స్ విభాగంలో ప్రధమ బహుమతి సాత్విక్, ద్వితీయ బహుమతి ధైర్య, త ృతీయ బహుమతి జి. రేవంత్, మహిళా విభాగంలో ప్రధమ బహుమతి జి.రాజేశ్వరి, ద్వితీయ బహుమతి కౌషిక, త ృతీయ బహుమతి ఎమ్. వాసవి. సంప్రదాయ దుస్తులు పోటీలో మహిళా విభాగంలో ప్రధమ బహుమతి శివాణి, త్వితీయ బహుమతి ఆర్ మాధురి, త ృతీయ బహుమతి నాగలక్ష్మి, జెంట్స్ విభాగంలో మొదటి బహుమతి కె. క్రిష్ణ, ద్వితీయ బహుమతి సూర్యనారాయణ, త ృతీయ బహుమతి శ్రావణ్ కుమార్ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి కిల్లి క ృపారాణి, జిల్లా గ్రామీణ అభివ ృద్ధి సంస్థ పథక సంచాలకులు కళ్యాణ చక్రవర్తి, బి.సి కార్పొరేషన్ ఇ.డి. రాజారావు, ఎస్.సి. కార్పొరేషన్ ఇ.డి. సిహెచ్ . మహాలక్ష్మి, శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎమ్. వి. రమణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.







జివియంసి గాంధీ విగ్రహం వద్ద ఉత్తరాంధ్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల అసోసియేషన్ ఆధ్వర్యంలో గంట్యాడ శంకరరావు సమక్షంలో పేదలకు చీరలు పంపిణీ, పిల్లలకు గాలిపటాలు, బిస్కట్లు పంపిణీ చేశారు.

## 28వ వార్డులో ఘనంగా
# సంక్రాంతి సంబరాలు



విశాఖపట్నం : 28వ వార్డులో ఘనంగా సంక్రాంతి సంబరాలు గ్రేటర్ విశాఖ 28వ వార్డులో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమం విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ ఈ సంక్రాంతి యొక్క విశిష్టత అనగా సంక్రాంతి అనే మాటకు సంక్రమించడం అని అర్థముంది. ఖగోళశాస్త్రం ప్రకారం ఒక్కో నెల ఒక్కో రాశిలోకి సూర్యుడు సంక్రమిస్తాడు. ఇలా ప్రతి నెలా మనకు సంక్రాంతి వస్తూనే ఉంటుంది. ఇలా ఏడిదిలో వచ్చే పన్నెండింటిలోనూ ముఖ్యమైంది. మకరరాశిలో సూర్యుడు సంక్రమించే సమయం. అదే మకరసంక్రాంతి. లిప్తపాటు కాలంలో మకరరాశిలోకి ప్రవేశించే సూర్యభగవానుడు ఉత్తరాయణ మహా పుణ్యకాలానికి నాంది పలుకుతాడు. మన పంటలు ఇంటికి వచ్చే వేళ.. ముంగిళ్లలో పాడిపొంగి పొరలే వేళ.. గంగిరెద్దులు, జానపదులు ఆడిపాడే వేళ.. పండగ తియ్యతియ్యగా చేసుకునేందుకు ప్రజలు సిద్ధమవుతారు. ముఖ్యంగా మన పల్లెల్లో నెలకొనే పండగ వాతావరణం సూర్యభగవానుడే కాబట్టి అది సూర్యదేవుడి పరంగా జరిగే పెద్ద పండగగా భావిస్తారు. సంవత్సరం మొదట్లో వచ్చే పండుగ సంక్రాంతి అని అలాగే ఈ సంక్రాంతి రోజున దూరంగా వుండే అల్లుళ్ళను, కూతుళ్ళను పిలుపించుకొని వారికి కొత్త బట్టలు పెట్టి ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో కుటుంబ సభ్యులందరూ పండగ జరుపుకుంటారు. ఈ యొక్క కార్యక్రమం నా కుటుంబ సభ్యులతో కాకుండా వార్డు ప్రజలందరితో జరుపుకోవడం నాకు ఆనందదాయకంగా వుంది. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, త ృతీయ బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ విల్లూరి చేతులమీదుగా తెలుగింటి ఆడపడుచులకు 150 మందికి చీర జాకెట్టు మరియు పసుపు కుంకుమ, గాజులను మరియు పండ్లు ఆయన చేతులు మీదుగా అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎం.వి.వి.ఎస్.మూర్తి మహిళా సంఘం అధ్యక్షురాలు విల్లూరి తిరుమలదేవి, అధ్యక్ష కార్యదర్శులు కాండ్రేగుల సత్య, ఎస్.మాధవి, పైడితల్లి, పరమేశ్వరి, ఎస్.కె.ఫాతిమ, గులివిందల ఉమామహేశ్వరి మరియు పెక్కుమంది మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



19వ వార్డు నుండి 30వ వార్డు వరకు ఉన్న వార్డు కమిటీలు అందరూ కలిసి సోమవారం 151జీవో 50% ఏరియర్స్ 6వేలు రూపాయలు వెంటనే ఇప్పించాలని జోనల్ కమీషనర్‌గారిని కలవడం జరిగింది. ఈ విషయంపై జోనల్ కమీషనర్‌గారు స్పందిస్తూ ఈరోజు సాయంత్రం కల్లా 6వేలు రూపాయలు వేస్తామని హామీ ఇచ్చారు. క్రింద స్థాయి అధికారులు దీనికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.నూకరాజు, సహాయకార్యదర్శి ఎం.ఈశ్వరరావు, అప్పలరాజు, భాస్కరరావు, నయామి, రాంబాబు, రాము, ఎల్లయమ్మ, కిషోర్, పోలారావు, లక్ష్మీకాంత, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ సంబరమే సంక్రాంతి
## ఘనంగా రాజయోగం క్యాలండర్ ఆవిష్కరణ




విశాఖ సిటీః సంక్రాంతి పర్వదినం సాంప్రదాయాలకు ప్రతీక అని ప్రజాప్రతీ బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధి బి.కె. రామేశ్వరి అన్నారు. సోమవారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ప్రజాపిత బ్రహ్మకుమారీస్, వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్‌లు ఆధ్వర్యంలో "రాజయోగం" క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రామేశ్వరి మాట్లాడుతూ భోగి, మరకసంక్రాంతి, కనుమ పర్వదినాలు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు. వీటివల్ల ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మిక భక్తిభావం వెల్లివిరుస్తుందన్నారు. లోకం సుభిక్షంగా ఉండాలని, అందులో పండుగల ప్రత్యేకతలు ప్రతీ ఒక్కరూ ఆస్వాదించాలని పూర్వీకులు వీటిని క్రమం తప్పకుండా నిర్వహిస్తూ వచ్చారన్నారు. పండుగలు జరపుకోవడమంటే సాంప్రదాయాలను గౌరవించుకోవడమే నన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మట్లాడుతూ సంక్రాంతి పర్వదినం ప్రకారం ప్రతీ మనిషి మమత, ప్రేమ, సంతోషం, గౌరవాలను పెంచుకోవడంతో పాటు, ఆరోగ్యం, ఐశ్వర్యాలను కలిగివుండే విధంగా ముందుకు సాగాలన్నారు.

విజెఎఫ్ కార్యదర్శి ఎస్. దుర్గారావు, ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజ్ పట్నాయక్‌లు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సంక్రాంతి పండుగను ఆనందమయంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయా ప్రతినిధులు, విజెఎఫ్ కార్యవర్గ సభ్యులు ఇరోతి ఈశ్వరరావు, దొండా గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంపదలను ప్రసాదించే శివుడు

సంకీర్తన



జీవితాన్ని ఆర్థిక పరిస్థితి ఎంతగానో ప్రభావితం చేస్తుంది. అన్ని ఆనందాలు .. సంతోషాలు ఆర్థిక పరిస్థితితో ముడిపడిలేకపోయినా, అది చూపించే ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. అవసరాలు .. ఆపదల బారినుంచి బయటపడటానికి ఆర్థిక పరిస్థితి బాగా ఉండవలసిందే. అలాంటి పరిస్థితుల్లో ఆయురారోగ్యాలతో పాటు ప్రతి ఒక్కరూ సంపదలను కూడా భగవంతుడిని కోరుతుంటారు.

ఇలా సంపదలను పొందాలనుకున్నవాళ్లు, పరమశివుడిని పూజించడం వలన ఫలితం ఉంటుందని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. సోమవారం పరమ శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు. ఈ రోజున స్వామివారిని మారేడు దళాలతోను .. శంఖు పుష్పాలతోను పూజించడం వలన, సంపదలు చేకూరుతాయని ఆధ్యాత్మిక గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. అందువలన ఆర్థికపరమైన ఇబ్బందుల నుంచి బయటపడాలనుకునేవాళ్లు, సదాశివుడిని ఈ రీతిగా పూజించి ఆయన అనుగ్రహాన్ని పొందవచ్చు.

### ఆపదలు తొలగించే అమ్మవారు

శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు ఏ రూపంలో వున్నా .. ఏ పేరుతో కొలవబడుతూ వున్నా అమ్మ ప్రేమతో అనుగ్రహిస్తూనే ఉంటుంది. అందువల్లనే అమ్మవారి ఆలయాలు ఎక్కడ వున్నా భక్తులతో నిత్యం సందడిగా కనిపిస్తూనే ఉంటాయి. అమ్మవారిని పూజించడం వలన సౌభాగ్యం నిలుస్తుందని .. సంపదలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

ఇక అమ్మవారు ఆవిర్భవించిన 'అష్టమి' తిథి రోజున ఆ తల్లిని పూజించడం మరింత మంచిదని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. అష్టమి రోజున అమ్మవారిని పూజించడం వలన .. పారాయణం చేయడం వలన .. ఆ రోజున 8 రకాల వంటకాలు నైవేద్యంగా సమర్పించడం వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయి. ముఖ్యంగా అనారోగ్యాలు .. ఆపదలు దరిచేరవు. జీవితాన్ని అనారోగ్యాలు .. ఆపదలు అతలాకుతలం చేస్తుంటాయి. అందువలన అలాంటి గండాల బారిన పడకుండా అష్టమి రోజున అమ్మవారిని ఆరాధిస్తూ ఉండాలి.






IN THE HONOURABLE COURT OF THE JUDGE FAMILY COURT CUM V ADJ AT VISAKHAPATNAM
FCOP 1310/2017

**Between :**
**Korra (Thalari) Meenakshi ...Petitioner**
**And:**
**Korra Praveen Kumar ...Respondent**

**NOTICE**

**To**
**Korra Praveen Kumar,**
**M/o Late Sukra, Hindu, 25 yrs,**
**Private Employee, Jolaput Village & RS,**
**Nandapur Block Mandal, Koraput District,**
**Odissa State**

Please take notice that the above named petitioner/plaintiff has instituted the above case against you and the same stands posted to **05-02-2020** for your appearance, on that day at **10-30 A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**G.Kalidas**
**J.Mohana Rao**
**Advocates**
**Visakhapatnam.**
**Cell:92940 57102**
**9290221049**

## యువభారత్ భీమిలి శాఖ ఆధ్వర్యంలో
# విజేతలకు బహుమతులు పంపిణీ



భీమునిపట్నం : స్వామి వివేకానంద 157వ జయంతి సందర్భంగా 8,9,10 తరగతులు విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వ హించిన వ్యాస రచన పోటీలలో గెలు పొందిన విజేతలకు యువభారత్ భీమిలి శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మీఓ కార్యా లయంలో బహుమతులు అంద జేశారు. స్వామి వివేకానంద జీవితం-యువత ఆదర్శం అనే అంశంపై నిర్వ హించిన ఈ వ్యాసరచన పోటీలలో 85 మంది వివిధ పాఠశాలల నుంచి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనగా వీరిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహు మతులు బిజిఎం 8వతరగతి విద్యార్థిని వాగ్దేవి, విజ్ఞాన్ విహార్ 9వతరగతి విద్యార్థి పి.సాయి అఖిలేష్, సిబిఎం 10వతరగతి మౌనిక, కన్సొలేషన్ బహుమతులు జివిఎంసి హైస్కూల్ 9వతరగతి విద్యార్థి కాసరపు నూకరత్నం, సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 8వతరగతి విద్యార్థి అడిదం.వి. కె. సూర్యప్రణీత్‌లకు బహుమతులు పంపిణీ చేసనట్లు యువభారత్ భీమిలి శాఖ కన్వీనర్ సంకురుభుక్త జోగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారుడు కె.ముత్యాల రావు, యువ భారత్ సభ్యులు సి.హెచ్.వి.రమణ, గాడు పైడిరాజు, పైడి నాయుడు, సన్యాసి నాయుడు, శ్రీనివాస్, మురళి మాష్టార్లు పాల్గొన్నారు.

# కిమిడి మురళీధర్‌కు డాక్టరేట్

రాజాం: నియోజకవర్గంలో రేగిడి అమదాలవలస మండలం కాగితాపల్లి గ్రామనికి చెందిన కిమిడి మురళీధర్‌కు ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగంలో మార్కెటింగ్ స్ట్రాటజీస్ అండ్ కస్టమర్స్ వర్సెప్షన్ ఆఫ్ ట్రెడిన్షియల్ రిటైల్ యూనిట్స్ ఇన్ శ్రీకాకుళం ఆనే అంశంపై చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ ఇచ్చినట్లు మురళీధరరావు తెలిపారు. గైడ్‌గా ప్రొఫెసర్‌గా జె.రవి వ్యవహరించారని విజయభాను శ్రీనివాసరావు మరియు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# నాడు-నేడు మనబడితోనే పాఠశాల అభివృద్ధి



**బీసీ కాలనీ వైసీపీ నాయకులు టి.వి.అప్పారావు**

పరవాడ : నాడు-నేడు మన బడి కార్యక్రమాన్ని పాఠశాలల అభివృద్ధికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని వైస్సార్సీపీ సీనియర్ నాయకులు పైల టివి అప్పారావు అన్నారు. సోమ వారం మండలంలోని పరవాడ బీసి కాలనీ లో ఎంపిపి పాఠశాలలో పలు అభివృద్ధి పనులకు టివి అప్పారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నాడు- నేడు కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మక మైందన్నారు.

ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు ఈ పథకంతో పూర్తి స్థాయిలో మారుతా యన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు టి.నిర్మల కుమారి ఉపా ద్యాయులు కె.సత్యవతి, పిఎమ్‌సి చైర్ పర్సన్ రత్నమాల, కమిటి సభ్యులు, సచివాలయం ఇంజనీర్, సి ఆర్ పి సభ్యురాలు ఎర్రయ్యమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

# రైతులపై దాడులు ఆపాలని వినతిపత్రం



భీమునిపట్నం : అమరావతిలో శాంతియుతంగా ఉద్యమిస్తున్న రైతులు,మహిళలపై దాడులు ఆపాలని భీమిలి డివిజన్ టీడీపీ ఆధ్వర్యంలో భీమిలి పోలీసులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షుడు గంటా నూకరాజు మాట్లాడుతూ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తలమానికమైన అమరావతి నగరాన్ని ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా ప్రజలు శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించుకున్నట్లు తెలిపారు. పోలీసులు చట్టాన్ని కాపాడి ప్రజలకు రక్షణ ఇవ్వాలే కానీ లాఠీజులం చేయడం సమంజసం కాదని అన్నారు. ఈ మేరకు భీమిలి పోలీస్ స్టేషన్లో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తగరపు వలస డివిజన్ ప్రధాన కార్యదర్శి మద్దిల వెంకట గురుమూర్తి, మాజీ కౌన్సిలర్ లు చిలకా నర్సింగరావు, బడిగంటం నీలకంఠం, పిట్టా సూరిబాబు, పోలిరాజు, అప్పికొండ నూకరాజు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణతంత్ర ఉత్సవాల పై సమీక్ష



యానాం : ఈ నెల 26న స్థానిక జి.ఎం.సి.బాలయోగి క్రీడా ప్రాంగణంలో జరిగే గణతంత్ర ఉత్సవాలపై సోమవారం అధికారులతో సమీక్షించిన ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర వేడుకలు అత్యంత వైభవముగా జరిగే విధంగా అధికారులందరూ వారి వారి శాఖల వారీగా చర్యలు చేపట్టి విజయవంతం చేయాలన్నారు.

# వైఎస్ఆర్ భీమా పంపిణీ

భీమునిపట్నం : స్థానిక ఎగువ పేట గ్రామంలో పీరుపిల్లి కొర్లయ్య అనారోగ్యం కారణంగా మరణించాడు ఈయనకు వై ఎస్ ఆర్ భీమా రూ30,000 లు వర్తిస్తుంది. ముందుగా ఖర్చులు నిమిత్తం కొర్లయ్య భార్య పీరుపిల్లి పార్వతి కి రూ5000 లు పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు, బి.సి.సెల్.అధ్యక్షులు వాసుపల్లి కొండబాబు లు అందజేశారు .కార్యక్రమంలో వైఎస్సార్ భీమా మిత్ర పోతిన.వెంకటలక్ష్మి, ఆర్.పి.పీరుపిల్లి పార్వతి,వార్డు వాలంటీర్లు కారి భవాని తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే చర్యలు తప్పవు

**అనంతగిరి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఐ.సుధాకర్**



అనంతగిరి : మండలంలోని గేటువలస, డెక్కాపురం, బలిపట, గ్రామాల్లోనూ అనంతగిరి, స్టేషన్ హౌస్ ఆఫీసర్, సుధాకర్, పర్యటించి గిరిజన యువతి యువకులతో మాట్లాడుతూ యువతీయువకులు సామాజిక భాద్యత కలిగి సామాజిక కార్యక్రమాలు పై అవగాహనపొంది సామాజికాభివృద్ధితో పాటు వ్యక్తిగతాభివృద్ధి చెందాలని యువకులు అసాంఘిక కార్యాక్రమాలకు కోడిపందేలు, జూదం, త్రాగి అల్లరి చేయడం రౌడీయిజం, చేయడం, చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడడం లాంటివి చేసి నట్లయిన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని, అటువంటి వాటిపట్ల దూరంగా ఉండాలని యువకులు మంచిప్రవర్తన కలిగి ఉండాలని కోరారు. అలాగే స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో యువకులు గొడవలు తగాదులు జరగకుండా చూడాలని, అవాంచనీయ సంఘటనలు జరిగినప్పుడు...

అనంతగిరి పోలీసు వారికి తెలియ పరచాలని యువకులను కోరారు.

# నిత్య అన్నదాన పథకానికి రూ.59,000/- విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి తూ.గో.జిల్లా కాకినాడ గాంధీ నగరానికి చెందిన గణపతి రాజు జోగి జగన్నాధ రాజు రూ. 59,000/- విరాళమును దేవస్థానం ఈవో వి.త్రినాధరావుకు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో డిశంబరు 28వ తేదీన అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను ఈవో త్రినాధరావు అభినందించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ దామెర.క ృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## రత్నగిరి పై ఘనంగా సూర్య నమస్కారాలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఆదివారం ఉదయం రామాలయం కు ఎదురుగా ఉన్న కళామందిరంలో ఆది దేవుడు శ్రీ సూర్యభగవానుడికి సూర్య నమస్కారములు ఘనంగా జరిగాయి.ముందుగా అర్చక స్వాములు కొంపెల్ల మూర్తి, ఆకొండి.కృష్ణ సూర్య భగవానుడికి ముందుగా విఘ్నేశ్వరుని పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి సూర్యభగవానుడికి ప్రీతికరమైన క్షిరాన్నాం నివేదించారు.పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదములు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో వి.త్రినాధరావు పాల్గొన్నారు.





జై మరిడమ్మ... శ్రీ మరిడమ్మ అమ్మ వారి దేవస్థానము నందు సోమవారం ఉదయం 10.00 గంటలకు ముగ్గులు కార్యక్రమం (రంగవల్లి) సామూహికంగా జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస భక్త మండలి, హరేరామ భక్త మండలి, హరే శ్రీనివాస భక్తి మండలి, సంపత్ వినాయక మరిడి మహాలక్ష్మి భక్త మండలి. మరియు భక్తులు పాల్గొన్నారు. తదుపరి సామూహిక రంగవల్లి నందు పాల్గొన్న వారికి అమ్మవారికి అలంకరించిన జాకెట్టు ముక్క మరియు తీర్ధ ప్రసాధములు ఇవ్వడం జరిగినది.

## రోడ్డు ప్రమాదంలో గ్రామీణ వైద్యుడు రెడ్డి నాయుడు
# కుమార్తై స్పందన దుర్మరణం

తుని : విశాఖపట్నం జిల్లా పాయకరావుపేట సత్యవరం గ్రామీణ వైద్యుడు తాడి.రెడ్డి నాయుడు,కుమార్తై స్పందన బైకు మీద,భార్య లక్ష్మి,కుమారుడు సాయి బస్సు పై సంక్రాంతి శెలవులు సందర్భంగా వారి పుట్టింటికి వెళ్లుచున్నారు.అయితే దురద ృష్టవశాత్తూ తండ్రి కుమార్తై లు ప్రయాణిస్తున్న బైకు ను కాకినాడ ఏ.పి.యస్.పి దగ్గర లారీ బలవంతముగా ఢీ కొట్టడముతో తండ్రి,కూతురు ఇద్దరు అక్కడికి అక్కడే మ ృతి చెందారు.ఆయన గత కొన్ని సంవత్సరములుగా అన్నవరం,కొత్తపల్లి,సత్యవరం గ్రామాలలో ఆర్.ఎం.పి డాక్టర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తు సత్యవరంలో స్థిరపడ్డారు.ఆయన మృతి గ్రామ ప్రజలకు తీరని లోటు. అదేవిధంగా ఈయన బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నందు గత కొన్ని సంవత్సర ములుగా సభ్యునిగా కొనసాగుచున్నారు.ఆయన మ ృతి సంఘాని తీరని లోటు.ఆయన,ఆయన కుమార్తై మరణ వార్త విన్న వెంటనే సంఘ సభ్యులు తీవ్ర ద్రిగ్భాంతి చెందారు.ఆయన అకాల మృతికి, మరియు కుమార్తై స్పందన అకాల మ ృతికి బి.హెచ్.ఎం.పి.ఏ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు కరెళ్ళ.గణపతిరావు, ఉపాధ్యక్షుడు నీతాతి.ప్రసాద్,కార్యదర్శి పదిలం.బెన్నబాబు, జాయింట్ సెక్రటరీ లంక.గంగాధర్,కోశాధికారి యండపల్లి. నాగేశ్వరరావు, అభివృద్ధి కమిటీ చైర్మెన్ మల్లాడి. ఈశ్వరరావు,తూ.గో.జిల్లా గౌ.అధ్యక్షుడు అందే చిట్టికొండ, గౌ.సలహాదారు సత్యానందం,జిల్లా అధ్యక్షుడు ఇందన.సత్తి వీర్రాజు,సెక్రటరీ వజ్రపు.వినోద్ కుమార్ మరియు అసోసియేషన్ సభ్యులు సంతాపాన్ని తెలియజేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయానికి పని చేయాలి
### మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం : స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు పని చేయాలని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. సోమవారం ఆయన స్వగృహంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలో పేతానికి అందరు సమిష్టిగా కృషి చేయాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామాల్లో ప్రస్తుత ప్రభుత్వ కక్షపూరిత పాలనను వివరించాలన్నారు. ఈదఫా స్థానిక ఎన్నికల్లో అందరూ కష్టపడి తెలుగుదేశం పార్టీ జెండా మళ్లీ ప్రతీ గ్రామంలో ఎగురవేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బోళెం వెంకటరణమూర్తి(పెదబాబు), బోళెం చినబాబు, రుత్తల యర్రాపాత్రుడు, పార్టీ మాజీ ఎంపిపిలు, జెడ్పీటీసీలు, ఎంపి టిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంతగిరి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సమావేశం



అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రములో సోమ వారం తెలుగు దేశం పార్టీ మండల సమావేశం నిర్వ హించారు. ప్రతి నెలా 14వ తారీఖున జరిగే మండల సమావేశం 14వ తారీఖు పండగ సందర్భంగా ముందు గా సమావేశం నిర్వహించామని మండలతెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు అంటిపర్తి బుజ్జి బాబు తెలిపారు ఈ కార్య క్రమంలో తెలుగు దేశం పార్టీ ఎమ్పీటీసీ లు సెగ్మెంట్ పరంగా నిర్ణయించడం గురించి చర్చించడం జరిగింది అని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రాబోయే స్తానిక సంస్థలు ఎన్నికలకు సిద్ధమవ్వాలని పిలుపు నిచ్చారు

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జన్ని అప్పారావు, ఆనంద్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు కొట్యాడ అప్పారావు డుంబరి నాగేశ్వరరావు,రాజ్ కుమార్,కపాటి సత్య నారాయణ, బిడ్డ లక్ష్మణరావు, బిడ్డ గంగులు, నరాజి దయానిధి తదితరులు పాల్గొన్నారు.

## నాతవరంలో క్రికెట్ పోటీలు ప్రారంభం

నాతవరం : నాతవరం యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా సోమవారం క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను నాతవరం ఎస్సై జె.రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి పోటీలు నిర్వహించడం మంచి విషయమన్నారు. క్రీడల్లో ప్రావీణ్యం చెందాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో మండలానికి చెందిన 22 జట్లు పాల్గన్నాయి. పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ.6వేలు, రెండో బహుమతి రూ.4వేలు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 50వవార్డులో ఘనంగా సంక్రాంతి సంబరాలు

## సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాగిరెడ్డి



గాజువాక : నియోజకవర్గం జివిఎంసి పరిధి 50 వ వార్డులో వైయస్సార్సీపి జిల్లా మహిళా నాయకురాలు మంత్రి మంజుల ఆధ్వర్యంలో బిసి రోడ్డు, కాకతీయ ఆర్చి, వైయస్సార్ విగ్రహం వద్ద సోమవారం సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి చేతులు మీదగా భోగి మంటలు వెలిగించి సంబరాలు ప్రారంభించారు. మహిళలు రంగురంగుల ముగ్గుల వేసి వాటి మధ్యన పెట్టిన గొబ్బెమ్మలు చుట్టూ డాన్సు చేస్తూ సంక్రాంతి సంబరాలు ఘనంగా చేసుకున్నారు..ఈ సందర్భంగా శాసనసభ్యులు నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఎంతో వైభవంగా చేసుకున్న పండుగ సంక్రాంతి అని, అలాగే తన తరపున, తన కుటుంబ సభ్యుల తరుపున గాజువాక ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు అని తెలియజేశారు. అనంతరం మిఠాయిలు పంచుకొని సంక్రాంతి సంబరాల్లో మునిగి తేలిపోయారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి జిల్లా నాయకులు దొడ్డి రమణ, తుంపాల తాతారావు, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శ మర్డు పూడి పరదేశి, కొయ్య భారతి, కాకి నిర్మలారెడ్డి, యామిని, మీరు బాయ్, మీరా ఇసుక బట్ల , పుష్పమ్మ, శాంతి, రమణమ్మ, పాము రామశాస్త్రి, వెంకటేష్ , పాల అప్పల్ రెడ్డి, కడకల క ృష్ణ, డాన్సర్ శ్రీను, హరి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సింహగిరి పై సంక్రాంతి సంబరాలు సర్వం సిద్ధం

## స్వరూపనందేంద్ర సరస్వతి చేతుల మీదుగా సంబరాలు ప్రారంభం





సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటనున్నాయి. ఈ సంబరాలను శ్రీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూప నందేంద్రా మహా స్వామి ముఖ్య అతిథిగా హాజరై భోగి మంట ను వెలిగించి సంబరాలు ప్రారంభించ నున్నారు అందుకు తగ్గట్టుగా పల్లే వాతావరణాన్ని ప్రతిబింబించే విధంగా పూరి గుడిసెలు ఎడ్లుబల్లు డూ డూ బసవన్నలు కొమ్మ దాసరిలు హరి దాసుడు రంగు రంగుల ముగ్గులు రంగు రంగుల పూలతో చెరుకు గడలు తో బొమ్మరిల్లు కోలాటం మొదలగు సంక్రాంతి వాతావరణాన్ని సింహగిర పై సృష్టించారు. కనుక విశాఖ వాసులకు భక్తులకు ఖచ్చితంగా సంక్రాంతి పండుగ ఎక్కడో పల్లెటూరిలో ఉన్న భవన్ కలుగక మానదు అని దేవస్థానం అధికారులు తెలియజేశారు.

# అమరావతి వద్దు - మూడు రాజధానులు ముద్దు




రాజాం : అమరావతి వద్దు - మూడు రాజధానులు ముద్దు అని రాజాం నియోజకవర్గంలో రాజాం హెడ్ క్వార్టర్ లో గౌరవ శాసన సభ్యులు కంబాల జోగులు గారు ఆధ్వర్యంలో రాజాం నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలు, ప్రజలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, వేల వంది విద్యార్థులు, యువతతో అమరావతి వద్దు - మూడు రాజధానులు ముద్దు అంటూ రాజాంలో భారీ ర్యాలీ నిర్వహిస్తూ అంబేద్కర్ సెంటర్ నుంచి పోలిపల్లి అమ్మవారు ఆలయం దగ్గరకు చేరుకొని అక్కడ ఎమ్మెల్యే కంబాల జోగులు ప్రసంగించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు కంబాల జోగులు గారు మాట్లాడుతూ అభివృద్ధి వికేంద్రీకరణతోనే అన్ని ప్రాంతాలుఅభివృద్ధి చెందుతాయనీ, అప్పుడే రాష్ట్రం ముందుకెళ్తుందనీ, ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తారనీ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ర్యాలీకి ఉత్తరాంధ్ర ప్రాంతం అయిన రాజాం నియోజకవర్గం నుంచి అన్ని వర్గాలు ప్రజలు మూడు రాజధానుల ప్రకటనను మేము ఉత్తరాంధ్ర వాసులుగా స్వాగతిస్తున్నామనీ,అమరావతి మన రాజధాని కాదనీ, శివరామన్ కృష్ణ కమిటీ, శ్రీ కృష్ణ కమిటీ కూడా ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని లేకపోతే రాష్ట్ర ఉధ్యమం వస్తుందని బాబుకు తెలిపిందనీ కానీ చంద్ర బాబు నాయుడు ఏక పక్ష నిర్ణయం కాకరణంగా సారవంతమైన భూములలో అమరావతిలో రాజధాని ఏర్పాటు చేశారని...


ఇప్పటికైనా ఉత్తరాంధ్ర ప్రజలు క్లారిటీతో పోరాడాలన్నారు. అమరావతి మన రాజధాని కాదని - ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి కోసం ముందుకు సాగాలన్నారు. ఈ ర్యాలీలో నాలుగు మండలాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# సాయి పూజా ఫౌండేషన్,హిమా సంస్థల ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ పై మహిళలకు అవగాహన



విశాఖపట్నం : సాయి పూజా ఫౌండేషన్,హిమా సంస్థల ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, (మహిళా విభాగం) విశాఖపట్నం, కేజీహెచ్ వారి సౌజన్యంతో రొమ్ము క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్ పై మహిళలకు అవగాహన మరియు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, పురుషులకు గొంతు క్యాన్సర్, ప్రేగు క్యాన్సర్ పై అవగాహన మరియు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఆదివారం సూర్యబాగ్‌లో ఉచితంగా నిర్వహించారు. సుమారు 160 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మహిళకు, పురుషులకు వేరువేరుగా స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలని, ముఖ్యంగా క్యాన్సర్ రాకుండా ఉండేందుకు ఆహార అలవాట్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. పొగాకు, గుట్కా, ఖైని, జర్దా వంటి అలవాట్లకు నేటి యువత ఆకర్షితులవుతున్నారని ఫలితంగా నోటి క్యాన్సర్, గొంతు వ్యాధిలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్యాన్సర్ నివారణకు ప్రతినిత్యం ప్రచారం జరగాలని, సాయి పూజా ఫౌండేషన్ సౌజన్యముతో నేడు ఇంతటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఆనంద దాయకమన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రమణి,డాక్టర్ సుజాత,డాక్టర్ పద్మజా, డి ఎస్ పి శ్రీనివాస్, ద్వారక పోలీస్ స్టేషన్ ఎస్ ఐ లూథర్ బాబు, జీవీఎంసీ సి ఎం ఒ శాస్త్రీ, డాక్టర్ మురళి కృష్ణ,డాక్టర్ ఫణీంద్ర,సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మన్, 27 వ వార్డు మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్, హీమా వ్యవస్థాపక కార్యదర్శి దాస్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ రాక



వైసీపీ నాయకుల పత్రికా సమావేశం

అనంతగిరి : మండలకేంద్రంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు శెట్టి ఆనంద్ పత్రికా మంసమావేశం నిర్వహించారు, ఆనంద్ మాట్లాడుతూ

మంగళవారం(నేడు) అరకులోయ నియోజకవర్గం శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ అనంతగిరి వస్తున్నారని మండల కేంద్రము అనంతగిరి లోని వైసీపీ కార్యకర్తలు తో సమావేశం ఉంటుందని మండలంలోని ఎమ్పీటీసీ అభ్యర్థులను గురించి సమావేశంలో చర్చించడంజరుగుతుందని అందరకూ ఆమోదమైన అబ్యర్డుల కే భి,ఫారం,అందజేయడం జరుగుతుందని వైసీపీ పార్టీ నిర్ణయించిన అభ్యర్థులకు అందరూ మద్దతిచ్చి గెలిపించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో అనంతగిరి మాజీ ఎమ్పీపి శోభ వీరభద్ర రాజు,మాజీ జడ్పీటిసి,దూరు గంగన్న దొర,స్వామి, గుజ్జెల మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్‌లైన్ అడ్వైజర్ బోర్డు సమావేశం




యానాం : స్థానిక ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయంలో సోమవారం చైల్డ్ లైన్ అడ్వైజర్ బోర్డు సమావేశం బోర్డు చైర్మన్ ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనా అధ్యక్షతన జరిగింది .ఈ బోర్డు సమావేశంలో బాల, బాలికల యొక్క సంరక్షణ కొరకు చేపట్టవలసిన చర్యలపై చర్చించారు. అదేవిధంగా 2020 సంవత్సరములో ఈ బాల ,బాలికల యొక్క అభివృద్ధి కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అడ్వైజర్ నున్న రామకృష్ణారావు 1098టోల్ ఫ్రీ నెంబర్ 24 గంటలు పని చేస్తుందని ఏ సమయంలోనైనా బాల,బాలికలకు ఎటువంటి సమస్యలు ఏర్పడిన ఈ టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు .బాల్య వివాహాలు నివారణపై చేపట్టవలసిన చర్యలు ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి బి భక్తవత్సలం ,సిడబ్ల్యుసి చైర్ పర్సన్ లక్ష్మి బాయి ,చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ ప్రియాంక, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి రామజోగి ,చైల్డ్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుదుచ్చేరి ఉన్నత మరియు సాంకేతిక విద్య డైరెక్టరేట్

# వివిధ కళాశాలలో ఖాళీలు భర్తీ చేయాలి

యానాం : పుదుచ్చేరి ఉన్నత మరియు సాంకేతిక విద్య డైరెక్టరేట్ వివిధ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, లైబ్రేరియన్లు మరియు ఫిసికల్ డైరెక్టర్లు / డైరెక్ట్రిక్స్ ఖాళీలను భర్తీ చేయాలని పిలుపునిచ్చింది. దరఖాస్తుల పరిశీలన తరువాత, వివిధ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, లైబ్రేరియన్లు మరియు ఫిసికల్డైరెక్టర్లు / డైరెక్ట్రికా స్వల్పకాలిక కాంట్రాక్ట్ ఎంగేజ్మెంట్ కోసం మెరిట్ కవ్ సెలెక్ట్ లిస్ట్.www.centacpuduchderry.in/job లో ప్రచురించ బడింది. ఎంపికైన అభ్యర్థులు 17.01.2020 న వారి అసలు సర్టిఫికెట్స్ ను పరిశీలించడానికి ఉన్నత మరియు సాంకేతిక విద్య, లాస్పెట్, పుదుచ్చేరి డైరెక్టరేట్ను సంప్రదించాలని సమాచారం. అదే పరిశీలనా తరువాత, ఎంపికైన అభ్యర్థులను యోగ్యత మరియు ప్రాధాన్యత ప్రకారం కళాశాలలకు పోస్ట్ చేస్తారు మరియు వారు 20.01.2020 లేదా అంతకన్నా ముందు డ్యూటీ కోసం ఆయా సంస్థలకు నివేదించాలి. G.O.Msలో పేర్కొన్న విధంగా వారు సంబంధిత సంస్థల అధిపతులతో ఒప్పందం కుదుర్చుకోవాలి. 31.07.2019 నాటి నెం .25. ఏదైనా అభ్యర్థి ఒరిజినల్ సర్టిఫికెట్ల ధ ృవీకరణ కోసం రాకపోతే లేదా నిర్ణీత తేదీ (ల) లో డ్యూటీకి రిపోర్ట్ చేయడంలో విఫలమైతే, రిజర్వేషన్ ప్రకారం మరొక అభ్యర్థిని ఎన్నుకోవటానికి మెరిట్ జాబితా నిర్వహించబడుతుంది. OA No.310 / 01669/2019 లో చెన్నై లోని సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ముందు కోర్టు కేసు కారణంగా కొన్ని ఖాళీలు భర్తీ చేయబడలేదు.

# భీమిలిలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



భీమునిపట్నం : భీమిలి అర్బన్ బిజెపి అధ్యక్షుడు డాక్టర్ సత్తరవు వాయునందనరావు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద రామక ృష్ణ పరమహంస యొక్క ప్రియమైన శిష్యుడనీ అన్నారు. మనదేశంలో నే కాక ఇతర దేశాలలో కూడా రామకృష్ణ మఠంను స్థాపించినట్లు తెలిపారు. కెరటం నా ఆదర్శం లేచి పడుతున్నందుకు కాదు, పడి లేస్తున్నందుకని స్వామి వివేకానంద అన్నారని చెప్పారు. అలాగే వైసిపి యువజన విభాగం ఆద్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇందులో యువజన విభాగం అధ్యక్షులు భింగి.హరికిరణ్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు ,యువజన విభాగం నాయకులు శిల్ల.వంశి రెడ్డి, అలాగే బిజెపి నగర మహిళా మోక్ష కార్యదర్శి పరిమళ, భీమిలి బిజెపి డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజ్ పురోహిత్ కుమార్, కార్యదర్శి ముమ్మడిశెట్టి సునీల్, కె. రాజారావు, కోశాధికారి భరత్ కుమార్, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు డి. లీలావతి , నాయకులు డి. కృష్ణారావు, రోహిణి , సాయినాథ్, రవి తేజ సాయి తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుడ్ని దర్శించిన ఎమ్మెల్యే దొరబాబు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని ఆదివారం పిఠాపురం ఎమ్మెల్యే పెండెం.దొరబాబు కుటుంబ సమేతముగా శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదము అందజేశారు. అనంతరం ఏఈవో ప్రసాద్ శ్రీ స్వామివారి ప్రసాద మును అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాధుల. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో ఘనంగా సంక్రాంతి సంబరాలు















## సంక్రాంతి సంబరాలకు ఏర్పాట్లు పూర్తి : బాలాజీ

అమలాపురం: తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు చాటిచెప్పేందుకు సంక్రాంతి సంబరాలకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మెట్రోకెం అధినేత డాక్టర్ నందెపు వెంకటేశ్వరరావు(బాలాజీ) తెలిపారు. స్థానిక ఎర్రవంతెన వద్ద ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. గత రెండు సంవత్సరాలుగా సంక్రాంతి సంబరాలకు అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరిగిందని, ఈ ఏడాది కూడా అందుకు తగ్గట్లు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. ముఖ్యంగా తొలిరోజు భోగి పండుగను పురస్కరించుకుని చిన్నారులకు భోగిపండ్లు వేయడం, భోగి మంటలు, మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులతో పాటు పోటీలకు హాజరైన వారికి కూడా ప్రోత్సాహ బహుమతి ప్రదానం చేయడం జరుగుతుందని అన్నారు. రెండో రోజు సంక్రాంతి పర్వదినం నాడు తెలుగుదనం ఉట్టిపడేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మూడోరోజు కనుక పండుగ నాడు ప్రభల ఊరేగింపు, పూజాధికాలు జరుగుతాయని అన్నారు. అదేరోజు రాత్రి మిరుమిట్లుగొలిపే విధంగా భారీఎత్తున బాణాసంచా కాల్పులు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిల్లి సుభాష్‌చంద్రబోస్, వ్యవసాయ శాఖామంత్రి కురసాల కన్నబాబు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతా అనూరాధ, మాజీ ఉప ముఖ్యమంత్రి, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, అయితాబత్తుల ఆనందరావులతో పాటు ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు నిమ్మకాయల జగ్గయ్యనాయుడు, గంధం పళ్లంరాజు తదితరులు పాల్గొన్నారు.












# రెడ్డి సంక్షేమ సంఘాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

- ఏపీ రెడ్డి సంక్షేమ సంఘ అధ్యక్షుడు బ్రహ్మారెడ్డి
- విశాఖ రెడ్డికుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

చినముషిడివాడః ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రెడ్డి జాతి కొరకు అహర్నిశలు పట్టు వదలని విక్రమార్కుడు వలె రాబోయే తరాలకు మంచి మార్గం అన్వేషణ తపనలో చరిత్ర పునరా వృతం చేసే విధంగా శ్రమిస్తున్న సేవకుడు, సేవాద ృక్పథపరుడు మారంబాల బ్రహ్మ రెడ్డి, కోస్తాంధ్ర ప్రధాన కార్యదర్శి విప్పల శివ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో విశాఖ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ విస్త ృతస్థాయి సమావేశం పెందుర్తి






మండలం, చిన్నముషిడి వాడ (3 స్టార్స్) ఆర్ కే ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో అత్యంత ఘనంగా విశాఖ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కొయ్య అప్పల రాములు రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మాల రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు విజిమ్ కృష్ణారెడ్డి (ఆర్ కే ఫంక్షన్ హాల్ అధిపతి), ట్రెజరర్ రామకృష్ణ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు జి బి డి సంజీవరెడ్డిని కార్యవర్గంగా ఎన్నుకుని అధికార నియామక పత్రాలు అందజేయడం అయినది. తదుపరి 2020 సంవత్సరం రెడ్డి సంక్షేమ సంఘం యొక్క క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం దిగ్విజయంగా జరిగినది.

# ముగిసిన హై పవర్ కమిటీ భేటీ

## 17న మరోసారి సమావేశం.. మంత్రి పేర్ని నాని

విజయవాడ : రాష్ట్రంలో పరిపాలన వికేంద్రీకరణ, సమగ్రాభివ ృద్ధిపై ఏర్పాటైన హై పవర్ కమిటీ సమావేశం ముగిసింది. రాజధానిపై జీఎన్ రావు నేత ృత్వంలోని నిపుణుల కమిటీ సిఫార్సులు, బోస్టన్ కన్సల్టెన్సీ గ్రూప్ (బీసీజీ) నివేదికపై కమిటీ చర్చించింది. ఆయా నివేదికలోని వివిధ అంశాలపై కమిటీ భేటీ కావడం ఇది మూడోసారి. ఈనెల 17న మరోసారి కమిటీ భేటీ అవుతుందని మంత్రి పేర్నినాని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ సీఎం పిల్లి సుభాష్ చంద్రబోస్, మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, బొత్స సత్యనారాయణ, మేకతోటి సుచరిత, కొడాలి నాని, మేకపాటి గౌతమ్‌రెడ్డి, పేర్ని నాని, కురసాల కన్నబాబు, ఆదిమూలపు సురేష్, డీజీపీ గౌతమ్ సవాంగ్, ప్రభుత్వ సలహాదారుడు అజేయ్ కల్లాం, సీఎస్ నీలం సాహ్ని, వివిధ శాఖల ముఖ్య అధికారులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మూడు రాజధానులు ఉండాలి

## -పరిపాలన రాజధానిగా విశాఖ ఉండాలి

## - ఉత్తర సమన్వయకర్త కెకె.రాజు ఆధ్వర్యంలో భారీ కాగడాల ర్యాలీ



విశాఖపట్నం: విశాఖ జిల్లా ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనా రాజధానిగా ఉండాలి, ఆర్థిక రాజధాని గా అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారు అని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ఆధ్వర్యంలో నగరంలో గురుద్వారా కూడలి నుండి ద్వారాక నగర్ కూడలి వరుకు నిర్వహించిన భారీ కాగడా ర్యాలీ లో రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలను అభివృద్ధి చేసేందుకు వై సీ పీ ప్రభుత్వం కృషి చేస్తోంది, గత టీడీపీ ప్రభుత్వం లో రాష్ట్ర రాజధాని అభివృద్ధి పేరుతో అమరావతి లో భూములు ను మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు బందువులు కు, టీడీపీ మంత్రులు కు రియల్ ఎస్టేట్ వ్యాపార లు కోసం కట్ట బెట్టారు. వై ఎస్ ఆర్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో మూడు రాజధానులుగా అభివృద్ధి చేసేందుకు పారదర్శకంగా నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర లో రైతులు కు ప్రభుత్వం అన్ని విధాలుగా న్యాయం చేస్తారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పరుస్తూ సామాన్య ప్రజలు కు పేద పీట వేస్తూ అన్ని విధాలా సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారు. రానున్న కాలంలో రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తారు అని మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వై సీ పీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె.రాజు తెలిపారు. ఈ భారీ కాగడా ర్యాలీ లో రాష్ట్ర మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు,ఎమ్మెల్యే అదీప్ రాజ్ , చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు, నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్, రొంగలి జగన్నాధం, కొయ్య ప్రసాద్ రెడ్డి ,గుంటూరు నరసింహమూర్తి, జాన్ వెస్లీ గారు,మంత్రి రాజశేఖర్,గరికిన గౌరి, పద్మారెడ్డి, రాష్ట్ర, పార్లమెంట్,సిటీ నాయకులు,మాజీ కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు












## ఒడిశా గవర్నర్ ను కలిసిన స్వామి స్వాత్మానంద



ఒడిషా: విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి ఒడిశా పర్యటనలో భాగంగా ఆ రాష్ట్ర గవర్నర్ గణేశిలాల్ ను కలిసారు. గవర్నరు గణేశిలాల్ అభిషేక్ హాలులో స్వామీజీకి ఘనంగా స్వాగతం పలికారు. హైందవ ధర్మ పరిరక్షణకు సంబంధించిన అనేక అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విశాఖ శారదాపీఠం తెలుగు రాష్ట్రాల్లో చేపట్టిన ధార్మిక కార్యక్రమాలను గవర్నరుకు స్వామీజీ వివరించారు. అలాగే విశాఖ శారదా పీఠం వార్షికోత్సవాలు రావాల్సిందిగా గవర్నరును ఆహ్వానించారు









VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com